ప్రభాతవార్త
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
బుధవారం 19 నవంబర్ 2025

మున్సిపాలిటీ పట్టించుకోలేదు...

## ప్రజలే రోడ్డు వేసుకున్నారు

రాజంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



ఆ వీధిలో రోడ్డు సక్రమంగా లేదు. డ్రైనేజీ ఘోరం. ముక్కు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. వారికోసం ఆ వీధి ప్రజలు వేచి చూడలేదు. ఆ వీధి పేరే లక్ష్మీ నగర్. 21 వార్డు. ఆ వీధిలో అందరూ మాట్లాడుకుని మంగళవారం సిమెంట్ రోడ్డు వేసుకున్నారు. ఇలాంటి పరిస్థితి చాలా వీధుల్లో రాజంపేట మున్సిపాలిటీలో ఉంది. డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోరు. ఇకనైనా అధికారుల తీరులో మార్పు వస్తుందో లేదో వేచి చూడాల్సిందే.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

చిన్నమండెం నవంబర్ 18 ప్రబాత వార్త:



మంగళవారం రోజు ఉదయం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి పలువురు అధికారులు నాయకులు దుశలవాలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

# అన్ని చెరువులను నీటితో నింపుతాం : మంత్రి మండిపల్లి

లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 18 ప్రభాతవార్త

రాయచోటి తాలూక పరిధిలోని లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలలోని అన్ని చెరువులకు వెలుగల్లు ప్రాజెక్టు నీరు నింపుతామని అంతేకాకుండా కుడి ఎడమ కాలవలను మరమతులు చేయించి దూరంగా ఉన్న చెరువుల కూడా నీరు నింపుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దొరి చెరువులో జల హారతి పూజలు నిర్వహించి గంగమ్మకు హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో పెద్ద తుఫాను వచ్చిన మనకు వర్షం శాతం తక్కువ కురవడం వల్ల చెరువుల నిండలేదని, అందుకనే వెలుగులు ప్రాజెక్టు నీరు ఆగస్టు 3 వ తేదీన రామాపురం, లక్కిరెడ్డిపల్లి, గాలివీడు మండలాల కుడి కాలవ ద్వారా నీరు వదిలామని దీంతో ఇప్పటికీ మూడు మండలాల్లో 69 చెరువులు నిండి పుష్కలంగా ఉన్నాయన్నారు. మొత్తం ప్రాజెక్టులో 4.6 క్యూసెక్కుల నీరు ఉండగా ప్రస్తుతం ఒక టీఎంసీ నీళ్ల వదిలామని ఇప్పటికే మూడు మండలాలను పెద్ద చెరువులన్నీ నిండాయన్నారు. ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురవక రైతు ఒక్క పంట కూడా సాగు చేయలేదని రబీ సీజన్ కు వెలుగల్లు కుడి కాల ద్వారా నీరు విడుదల చేశామని, ఇంకా రెండు నెలల పాటు మారుమూల ప్రాంతాలలో ఉన్న చెరువులు కూడా నీరు నింపుతామన్నారు. పిల్ల కాలవలు పెద్ద కాలువలు మరమ్మతులు చేయించి అన్ని చెరువులు కుంటలకు నీరు వదులు. వెలిగల్లు ప్రాజెక్టు నీరు రాయచోటి నియోజకవర్గాన్ని ఎంతో ఆడుకుంటోందన్నారు. త్రాగడానికి రాయచోటి, రామాపురం, గాలివీడు, చిన్నమండెం మండలాలకు తాగునీరు కూడా ఆడుకుంటోందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని చెరువులకు వెలుగల్లు ప్రాజెక్టు నీరు అందిస్తామని ఆయన అన్నారు. 2020లో కుడి ఎడమ కాలవలు మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయని అయితే పనులు మాత్రం అంతంత మాత్రం ఉన్నాయని, ఈసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కుడి ఎడమ కాలువ పిల్లకాలవలు మరమ్మతులు చేయించి వెలుగులు ప్రాజెక్టు నీరు 24 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగొళ్ల రెడ్డయ్య యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, బిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్, టిడిపి బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసులు, దిన్నెపాడు రవిరాజు, మాజీ కో ఆప్షన్ నెంబర్ అజంతుల్లా, టిడిపి సీనియర్ నాయకుడు సిద్ధక వెంకటరామిరెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర సాధికార సమితి సభ్యులు రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, వెలిగల్లు ప్రాజెక్టు ఏ.ఈ భరత్ కుమార్ రెడ్డి, డిఇ రమణయ్య, ఇరిగేషన్ జేఈ భాష, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





### హాస్పిటల్ రోడ్డు ప్రారంభించిన మంత్రి

లక్కిరెడ్డిపల్లిలోని కమ్యూనిటీ ఆసుపత్రి రోడ్డు మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 15,00,000 రూపాయలతో సిమెంట్ రోడ్డును ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా మెయిన్ రోడ్డు నుంచి హాస్పిటల్ కి వెళ్లాలంటే చాలా అధ్వాన్న పరిస్థితి లో ఉండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తోందని దీంతో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొండూరు వెంకట్రామరాజు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఈ మేరకు మంత్రి సిమెంట్ రోడ్డును ప్రారంభించి నెలలోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, రవిరాజు, పృధ్వీరాజు, బోసు యాదవ్, చెల్లు శ్రీనివాసులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలవిలయానికి నాలుగేండ్లు

నేటికీ కోలుకోని వరద బాధిత గ్రామాలు

సీఎం, డిప్యూటీ సీఎం చెప్పినా... మోలిక సదుపాయాలు ఏవీ?

ఇసుక మేటలు వేసిన పొలాలకు చిల్లి గవ్వ ఇచ్చారా..

బాధితులను ఇంతకంటే ఏమి ఏడిపిస్తారు?



రాజంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

**నరసింహా అయిపోయింది...ఒక్క ఇల్లు ఉండదు...పాపం పశువులు చచ్చిపోతాయి నరసింహా...ఇన్ని నీళ్ల వచ్చి పడితే ఏమి మిగలదు..అదిగో కట్టమీద కరెంట్ ఫోళ్ళు కూడా వూగి పడిపోతున్నాయి.ఊరికి పోదాం పద...** ఉమ్మడి కడప జిల్లాలో జలవిలయం ధాటికి చరిత్రలో కనీవినీ ఎరుగని జల సమాధి భయానక దృశ్యానికి ప్రతిరూపం పైన పేర్కొన్న మాటలు. కొండాపురం మండలం మంగంపేటలో 100 సంవత్సరాల క్రితం జరిగిన రైలు ప్రమాదం తర్వాత అతిపెద్ద ప్రమాదకర సంఘటన అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో 40 మంది మరణించిన దారుణ సంఘటన. 2021 నవంబర్ రాత్రి 18న పులపుత్తూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు డ్యామ్ కు పెద్దగా నీళ్ల వస్తున్నాయని ప్రాజెక్టు కొట్టుకు పోతుందనే వార్తతో ప్రాజెక్టు వద్దకు వెళ్లారు. అప్పటికే ప్రాజెక్టు ప్రమాదకరంగా వరదతో పోటెత్తుతోంది. ఎర్త్ డ్యామ్ పైన వారు చూశారు. అప్పటికి కరెంటు పోలేదు. అప్పటికే మట్టి కట్ట పైన వరద నీరు పొంగి ప్రవహిస్తోంది .వరద నీటి ధాటికి ఎప్పుడు కొట్టుకుపోతుందో తెలియని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో కొట్టుకుపోతుందనేందుకు మట్టి కట్ట పైనే ఉన్న విద్యుత్ స్తంభాలు ఊగిపోతున్నాయి. నరసింహా అదిగో కరెంటు స్తంభాలు కూడా ఊగి పోతున్నాయి. ఇల్లు ఉండదు. మన ఊరు ఉండదు. మన పశువులు చనిపోతాయి నరసింహ ..అంటూ బాదాతత్వ హృదయంతో ఓ యువకుడు కన్నీరు పెట్టారు. ఈ సంఘటన సామాజిక మాధ్యమాల్లో నాడు వైరల్ అయింది. ఈ వీడియో అన్నమయ్య ప్రాజెక్టు పరివాహక గ్రామాల్లో కన్నీటిని తెప్పిస్తుంది. అలాంటి ఘోర భయానక సంఘటన జరిగి నాలుగు సంవత్సరాలు కావస్తోంది. కళ్ళ ముందే ఇల్లు కొట్టుకుపోయాయి. కుటుంబ సభ్యులు చూస్తుండగానే ఇంట్లో ఉన్నవారు వరదనీటిలో కొట్టుకు పోవడం కళ్ళారా చూశారు. పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం చేయకపోవడం. నేటికీ వరద బీభత్సానికి గురైన గ్రామాలు కోలుకోలేదు. ఎప్పటికీ కోలుకుంటాయో తెలియదు. ఇంకా ప్రభుత్వం ఇల్లు నిర్మించనే లేదు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయలేదు. అంతెందుకు వరద ధాటికి పచ్చటి పొలాలు ఇసుకమేటలు అయ్యాయి. కనీసం ఇసుక మేటలు తొలగించేందుకు నయా పైసా ఇచ్చిన పాపాన పోలేదు. అంతెందుకు మరలా వరద వచ్చినా పులపత్తూరు, మందపల్లె, శేషమాంబపురం, పాటూరు తదితరు గ్రామాలు కొట్టుక పోవడం తప్ప మరో దారి లేదు. ఎందుకంటే గ్రామాలకు రక్షణగా బ్రిటిష్ హయాంలో నిర్మాణం జరిగిన జగతి కట్టలు కనీసం మరమ్మతులకు నోచుకోలేదు. కొట్టుకుపోయిన ఆలయాలను కనీసం నిర్మించిన పాపాన పోలేదు. పాలకులు ఇంతకంటే వరద బాధిత ప్రజలకు ఏమి అన్యాయం చేస్తారు. నాడు దాతలు ఆదుకోకపోతే వరద బాధితుల పరిస్థితి అత్యంత దారుణం. కట్టుకునేందుకు బట్టలేదు. ఉండేందుకు ఇల్లు లేదు. రోడ్డున పడ్డారు .దాతలు ఇచ్చిన గుడారాలతో బతుకు బండిని నెట్టుకొచ్చారు. ఒక్కరోజు కాదు రెండేళ్లపాటు ఈ దయనీయ పరిస్థితిని ఎదుర్కొన్నారు. జగన్ సర్కార్ సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు ఇల్లు కట్టించడంలో పూర్తికా వైఫల్యం చెందింది.ఇప్పటికీ ఇల్లు కట్టుకోలేకున్నారు. కట్టిస్తామని చెప్పినా పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయి ఉన్నాయి. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చెప్పినా అధికారుల తీరులో మార్పు లేదు. ప్రజలకు దిక్కు లేదు. ఇంకా నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ఇకనైనా క్షేత్రస్థాయిలో ఉన్న స్థాయి అధికారులు పర్యటించి ,వరద బాధితులను ఆదుకునేందుకు గ్రామాల్లో మోలిక సదుపాయాలు కల్పించేందుకు ,నిర్మాణాత్మక చర్యలు తీసుకుంటేనే వారి పరిస్థితి బాగుపడుతుంది.లేదంటే పాలకులను తలుచుకుంటూ బాధపడడం తప్ప మరేం చేస్తారు.

# నేడే సీఎం పర్యటన..

సీఎం సభాస్థల పరిశీలనలో మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

పెండ్లిమర్రి, నవంబరు 18, ప్రభాతవార్త:



ఈనెల 19న రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డిలు జిల్లా అధికారులతో కలిసి పెండ్లిమర్రి మండలంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. సీఎం పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకంలో 194047 మంది రైతులకు రూ.131.37 కోట్ల లబ్ధి మొత్తాన్ని రైతులకు పంపిణీ చేసి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంపిక చేసిన మండలంలోని పలు ప్రాంతాలను మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరు పరిశీలించారు. చిన్నదాసరిపల్లె పంట పొలాలు, భైరవ గుట్ట వద్ద ఏర్పాటు చేసే రచ్చబండ కార్యక్రమం, వెల్లటూరులోని గ్రోమోర్ ఫర్టిలైజర్, సీడ్స్ ఫెస్టిసైడ్ సెంటర్‌ను, వెల్లటూరులోని పీఎం జడ్పీ హైస్కూలు ప్రాంగణంలో వాలీప్యాడ్ ఏర్పాట్లను మరియు పనులను పరిశీలించి అధికారులకు సూచనలను మంత్రి చేశారు. భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీసు యంత్రాంగం, సీఎంవో భద్రతా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కృపాదాస్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్‌కుమార్, డ్వామా, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్‌కుమార్ నాయకులు పుత్తా నరసింహారెడ్డి, రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం పర్యటన షెడ్యూలు డివరాలు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం పెండ్లిమర్రి మండల పర్యటన ఖరారైందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలపారు. బుధవారం మధ్యాహ్నం 1.15 గంటలకు పెండ్లిమర్రి మండలం వెల్లటూరు జడ్పీ హైస్కూలుకు చేరుకుంటటారు. 1.15 నుంచి 1.25 వరకు ప్రజా ప్రతినిధులతో సమావేశం, 1.25 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 1.30 గంటలకు వెల్లటూరులోని మన గ్రోమోర్ సెంటర్‌కు చేరుకుంటారు. 1.30 నఉంచి 1.35 గంటల సమయంలో గ్రోమోర్ సెంటర్ సందర్శన మరియు రైతులతో ముఖాముఖి ఉంటుంది. 1.40 గంటలకు రోడ్డు మార్గాన ప్రజా వేదిక చేరుకొని 1.40 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొంటారు. 4.15 గంటలకు రోడ్డు మార్గాన ప్రజా వేదిక నుంచి బయలుదేరి 4.20 గంటలకకు చిన్నదాసరిపల్లి చేరుకుంటారు. 4.20 నుంచి 5.05 గంటల వరకకు చిన్నదాసరిపల్లి వ్యవసాయ క్షేత్రాలు పరిశీలన, రైతులతో ముఖాముఖి, 5.15 నుంచి 6.15 వరకు వెల్లటూరులోని క్యాడర్ సమావేశంలో పాల్గొంటారు. 6.15 గంటలకు వెల్లటూరు గ్రామం పెండ్లిమర్రి మండలం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి సాయంత్రం 6.40 కి కడప విమానాశ్రయం చేరుకొని 6.50 గంటలకు కడప నుంచి బయలుదేరి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకొని రాత్రి 8.55 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## జాతీయ యువజన ఉత్సవాలలో మంత్రి మండిపల్లి





రాయచోటి నవంబర్ 18 ప్రభాతవార్త

రాయచోటి కడప మార్గ మధ్యలో బండపల్లి వద్ద జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన జాతీయ యువజనోత్సవాలు-2025 కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముందుగా జాతీయ యువ దినోత్సవం వల్ల పాల్గొన్న జిల్లా యువతి యువకులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజన శాతం కలిగిన దేశమని, యువతే 'వికసిత భారత్ 2047' దిశగా దేశాన్ని నడిపించే శక్తి అని పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ జాతీయ యువజనోత్సవాలు యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందించే వేదికగా నిలుస్తున్నాయని తెలిపారు.యువత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగంలో ఆధునికీకరణ, క్రీడా రంగంలో అంతర్జాతీయ ప్రమాణాల సదుపాయాల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వంటి పలు వినూత్న చర్యలు చేపట్టిందని అన్నారు చెప్పారు. స్టార్టప్స్, ఇన్నోవేషన్, క్రీడలు, వ్యవసాయ రంగం ప్రతి రంగంలోనూ ఆంధ్రప్రదేశ్ యువత దేశానికి మార్గదర్శకులుగా ఎదుగుతున్నారని మంత్రిగర్వంగా పేర్కొన్నారు. యువతే దేశ భవిష్యత్తు. మీ ఆలోచనలు, మీ కలలు, మీ కృషి భారత భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి కలిగివున్నాయి" అని అన్నారు. యువత బలంగా ఉంటే దేశం బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## కురబలకోటకు నేడు మంత్రి రాక

కురబలకోట, నవంబర్ 18 ప్రభాతవార్త :



జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి బుధవారం కురబలకోట మండలంలో పర్యటించనున్నట్లు ఆపార్టీ వర్గాలు తెలిపాయి. సిఎం చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం 1గంటకు కడపజిల్లాలోని కమలాపురంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారు. మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఎన్విరాల్‌మెంటు కార్పొరేషన్ ఛైర్మెన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తంబళ్లపల్లె ఇన్‌చార్జ్‌లు కురబలకోట మండలం అంగళ్ళులోని భారత్ కళ్యాణ మండపంలో జరిగే అన్నదాత సుఖీభవ నిధులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని కూటమి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లు, క్లస్టర్ బూత్‌కమిటీ ఇన్‌చార్జ్‌లు, గ్రామకమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జాతీయ జలశక్తి పురస్కారాలలో

# అన్నమయ్య జిల్లాకు జాతీయస్థాయిలో అవార్డు

రాయచోటి నవంబర్ 18: ప్రభాతవార్త



ఉత్తమ జాతీయ జలశక్తి పురస్కారాన్ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అందుకున్నారు. ఈ పురస్కారాన్ని భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఆయన అందుకున్నారు. జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని జలవనరులు నదుల అభివృద్ధి తదితర అంశాలలో 2024 సంవత్సరానికి గాను 06వ జాతీయ జలశక్తి అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నీటిని సంరక్షించడం నీటిని సమర్థవంతంగా నిర్వహించడం నీటి ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ఉత్తమ నీటి వినియోగ పద్ధతులను అవలంబించడం తదితర కార్యక్రమాలు చేపట్టిన గ్రామపంచాయతీ జిల్లా మరియు రాష్ట్రాలకు ఈ పురస్కారాలు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాకు జాతీయస్థాయిలో ఉత్తమ జలశక్తి అవార్డు లభించింది. జాతీయ స్థాయిలో దుబ్బిగానిపల్లి గ్రామపంచాయతీకి ప్రథమ స్థానం లభించింది. ఈ నెల 18న మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవం లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ పురస్కారం లభించడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్గా మరింత బాధ్యతను పెంచిందన్నారు. మదనపల్లి మండలం కొత్తవారిపల్లె పంచాయితీ దుబ్బిగానిపల్లి గ్రామం లో సుమారు 75 లక్షల రూపాయలతో వాటర్షెడ్ పనులు నిర్వహించారు 2024 డిసెంబర్లో కేంద్ర జల శక్తి బృందం సభ్యులు ఈ వాటర్షెడ్ పనులను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు ఈ వాటర్ షెడ్ లో నిలువ అయ్యి భూగర్భ జలాలు పెరిగి సత్ఫలితాలను ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో పిడి డ్వామా మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సీబీఐ అధికారులు ఇద్దరు అరెస్ట్

మదనపల్లెక్రైమ్, నవంబర్ 18 ప్రభాతవార్త.

వాట్సాప్ ద్వారా కాల్స్ చేసి, అమాయక ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకుంటున్న నకిలీ సిబిఐ అధికారులు వెంకటేష్ (35), వినోద్ యాదవ్ (45) అరెస్ట్ చేసి డిమాండ్ కు తరలించినట్లు మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర, టూ టౌన్ సీఐ రాజారెడ్డి లు తెలిపారు. సీబీఐ అధికారులుగా నమ్మించి డిజిటల్ అరెస్ట్ పేరుతో 72 ఏళ్ల వృద్ధురాలి నుంచి రూ. 36 లక్షలు వసూలు చేసిన కేసులో వీరినిఅరెస్ట్ చేశారు. నిందితుల బ్యాంకు ఖాతాల్లోని రూ. 97 లక్షలను పోలీసులు ఫ్రీజ్ చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన వినోద్ ఆదేశాల మేరకు, మరో నిందితుడు వెంకటేష్ ఢిల్లీ వెళ్లి అక్కడి సైబర్ నేరగాళ్ల ముఠా సాహు, దీపక్, మరియు జాక్ లతో కలిసి ఒక హోటల్ గదిలో కుట్ర పన్ని మదనపల్లె పట్టణానికి చెందిన గర్లా కృష్ణవేణమ్మ (72) కు వాట్సప్ కాల్ చేసి తాము బెంగళూరు సీబీఐ అధికారులమని నమ్మబలికారు. మీ ఆధార్ కార్డు ఒక హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులో ఉందని త్వరలోనే నిన్ను, మీ కుటుంబాన్ని అరెస్ట్ చేస్తామని కృష్ణవేణమ్మను భయపెట్టారు. భయపడిన కృష్ణవేణమ్మ మొత్తం 36 లక్షలు ను వారు చెప్పిన వివిధ బ్యాంకు ఖాతాలకు కొద్దికొద్దిగా డిపాజిట్ చేసింది. అనంతరం వారిపై అనుమానం వచ్చిన కృష్ణవేణమ్మ మదనపల్లి రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన సీఐ, సైబర్ టీం, ఐడి పార్టీలతో ముమ్మర దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయిలు వెంకటేష్, వినోద్ లను పీలేరు టౌన్, రైల్వే గేట్ వద్ద అదుపులోకి తీసుకొని, వారి బ్యాంకు అకౌంట్లో ఉన్న రు. 97 లక్షలు ఫ్రీజ్ చేశారు. వారి మొబైల్ ఫోన్లను కూడా సిజ్ చేసి వారిద్దరిని డిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సైబర్ మోసాల్లో భాగంగా, కొందరు వ్యక్తులు వాట్సాప్ ఫోన్ కాల్స్ ద్వారా అమాయక ప్రజలను ట్రాప్ చేస్తున్నారన్నారు. నకిలీ గుర్తింపు కార్డులు, పోలీస్ యూనిఫాంలో ఉన్న వ్యక్తులను వీడియో కాల్స్‌లో చూపించి, తాము సీబీఐ అధికారులుగా నమ్మించి, భయపెట్టి డబ్బులు దోచుకుంటున్నారన్నారు. అలాంటి కాల్స్ వచ్చిన సమయంలో సమీపంలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రస్తుత కేసులో అరెస్ట్ అయిన వినోద్, వెంకటేష్ లు వాట్సాప్ కాల్స్ కాంబోడియా ఐ పి అడ్రెస్ల ద్వారా రూట్ చేయడం, నకిలీ ఎఫ్ ఐ ఆర్ లు, ఈడీ, సీబీఐ నోటీసుల్లాంటి ఫోర్జరీ పత్రాలను బాధితులకు పంపి డిజిటల్ అరెస్ట్ పేరుతో బాధితులను భయపెట్టి డబ్బులు వసూలు చేయడం జరుగుతోందన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా డబ్బులు డిమాండ్ చేయరన్నారు.



## రాష్ట్ర సీఎం పర్యటనకు పటిష్ట భద్రతా చర్యలు

కడప క్రైం, నవంబరు 18, ప్రభాతవార్త:




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 19న పెండ్లిమర్రి మండలంలోని చిన్నదాసరిపల్లి, వెల్లటూరు గ్రామాల పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ బందోబస్తు విధులలో పాల్గొననున్న పోలీసు అధికారులతో మంగళవారం స్థానిక పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బందోబస్తు విధులపై పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగిసే తవరకు ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటూ ఎస్పీ సూచించారు. చుట్టూ ఉన్న కొండ ప్రాంతంలో ముమ్మరంగా కూంబింగ్ నిర్వహంచాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. వెల్లటూరులోని హెలీప్యాడ్, సీఎం కాన్వాయ్ మార్గం, ప్రజావేదిక ప్రాంతాల పరిసరాలు, అలాగే రూట్ బందోబస్తు విధులు నిర్వహించే సిబ్బంది, కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్‌బాబు, అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ సుధాకర్, జిల్లాలోని ఇతర జిల్లాల నుంచి బందోబస్తు నిమిత్తం వచ్చిన డీఎస్పీలు, సీఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యటనకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే

రామసముద్రం,నవంబర్ 18 ప్రభాతవార్త



మండలంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పర్యటన చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ బాణా సంచాల నడుమ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టిడిపి రాజంపేట పార్లమెంట్ కోశాధికారి గజ్జల సీతప్ప తండ్రి వెంకటరమణ పై జరిగిన దాడి సంఘటనపై పోలీస్ కార్యక్రమంలో ఎస్పై రమేష్ బాబుతో మాట్లాడటం జరిగింది. దాడి చేసిన వ్యక్తులు పై ఘటన ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని ఎస్పై రమేష్ బాబు వెల్లడించారు. మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ తమ కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని ఎల్లవేలలా మీకు అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడజయ్ కుమార్ గౌడ్, సి.నారాయణరెడ్డి,రాజంపేట టిడిపి పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు(బాబు)గజ్జల సీతప్ప,చిన్నస్వామి, బాలాజీ, బందెల శివన్న, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్,వేణు, శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి,లోకనాథ్ రాజు, జైకుమార్, జావేద్,మినికి శ్రీనాథ్ రెడ్డి మహమ్మద్, చాంద్ బాషా, కృష్ణమూర్తి, మణి, ఆదెప్ప, వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ శీనా,మంజు,ఎల్.శివ వెంకటరమణ, రామచంద్ర,కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న డిసిసి బ్యాంక్ చైర్మన్

బద్వేలు ,నవంబర్ 18, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని అట్లూరు, బద్వేల్ కుంభగిరి క్రాస్ రోడ్డు వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని డిసిసి బ్యాంక్ చైర్మ న్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి దర్శించుకున్నారు . మంగళవారం లక్ష్మీ నరసింహ స్వామి వారి మూల నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు... లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ నాగ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని ఆనంద నిరాశ్రయుల వసతి గృహంలోనీ వారికి దుస్తులు పంపిణీ చేశారు.

## వైద్యాన్ని ప్రైవేటీకరణ చేయడం తగదు



బద్వేలు అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త

కూటమి ప్రాంతం పేదలకు అందాల్సిన వైద్యాన్ని ప్రైవేటుపరం చేసి వారి జీవితాలతో ఆడుకోవడం తగదని ఎమ్మెల్యే డాక్టర్ సుధా,వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మున్సిపాలిటి మరియు బద్వేలు మండలం అట్లూరు మండలానికి సంబంధించిన కోటి సంతకాల సేకరణకు సంబంధించిన పుస్తకాలు మంగళవారం ఎమ్మెల్యేకు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంతో శ్రమ కోర్చి ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలనే ఆశయంతో ఏర్పాటు చేసిన వైద్య విద్య కళాశాలలో నేడు ప్రైవేటీకరణ కావడం ఎంతో బాధాకరమన్నారు. దీనిని ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారని అందులో భాగంగా వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోటి సంతకాల కార్యక్రమం కొనసాగుతోందని ఇందుకు పలువురు స్వచ్ఛందంగా వచ్చి తమ అంగీకారాన్ని తెలియజేస్తూ సంతకాలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి వైద్య విద్య కళాశాలలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, బద్వేలు మండల పార్టీ అధ్యక్షులు మల్లేశ్వర రెడ్డి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మునిసిపాలిటీ వైస్ చైర్మన్ గోపాలస్వామి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, ఏరియా కన్వీనర్ సత్యనారాయణ, బ్రహ్మానంద రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ టీ. సునీల్ జిల్లా బీసీ వింగ్ కార్యదర్శి చెంచయ్య, 14వ వార్డు ఇంచార్జి మోలాలి, గోపవరం మండల కన్వీనర్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జంబోరికి విద్యార్థులు

సంబేపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్నో లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి జంబోరి కార్యక్రమంలో పాల్గొనడానికి సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన వెంకటేశ్వర, సాయి ఇరువురు విద్యార్థులు మంగళవారం వెళ్లినట్లు ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు.భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 75 వ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు 19వ జాతీయ జంబోరీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు . స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సుమారు 30 వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు .జాంబోరీ అనేది స్కౌట్‌లు శారీరకంగా, భావోద్వేగపరంగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందడానికి, బాధ్యతాయుతమైన చురుకైన పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడే రూపొందించడానికి సామూహిక ఉత్సవ కార్యక్రమం అన్నారు. పదవ తరగతి చదువుతున్న వెంకటేశ్వర,సాయి స్కౌట్స్ నందు చక్కటి సేవలను అందించినందుకు ప్రతిఫలంగా వారికి అవకాశం దక్కిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కౌట్ మాస్టర్లు మార్ల ఓబుల్ రెడ్డి, చింతం విజయ సారధి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## నా బిడ్డను చంపేశారు సారూ..

### న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యేకి వినతి

కలికిరి, నవంబరు 18, ప్రభాతవార్త:



తన బిడ్డకు మాయ మాటలు చెప్పి ఇంటి నుంచి పిలుచుకెళ్లి దారుణంగా హత్య చేసి తమ కడుపు కొట్టారని తమ కుటుంబానికి న్యాయం చేయాలని మృతుని తల్లి సుకన్య మంగళవారం సాయంత్రం ఎదురుపల్లెలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. కలికిరి పంచాయతీ ఇందిరమ్మ కాలనీకి చెందిన సుకన్య కుమారుడు వినీత్‌కుమార్ రాజును ఇటీవల కలికిరికి చెందిన నలుగురు వ్యక్తులు పార్టీ అంటూ సినిమాకు వెళ్దామని రాత్రి వేళ తీసుకెళ్లి హత్య చేసి ఇంటి వద్ద పడేశారు. ఈ విషయంపై బాధితురాలు సుకన్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. కేసు నమోదు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని తన కుమారుడిని హత్య చేసి ప్రమాదం కేసుగా మార్చి కేసు నీరు గారేలా పోలీసులు వ్యవహరించారని బాధితురాలు ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే కలికిరి ఆసుపత్రి సూపరింటెండెంట్ పవన్‌కుమార్‌తో మాట్లాడారు. ఈ కేసు విషయంలో రాజకీయ పార్టీ ప్రమేయం లేకుండా నిర్భయంగా వాస్తవాలు బయటికి రావాలన్నారు. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. స్నేహితులపై చర్యలు తీసుకునేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రామకృష్ణరాజు, కృష్ణమూర్తిరాజు, వెంకటరమణ రాజు, ఎస్టీ కాలనీ విజయ్, బాలకృష్ణరాజు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్స్‌ను టెట్ నుండి మినహాయించండి

బద్వేలు అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త



రెండు, మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారందరికీ టెట్ తప్పనిసరి అనే నిబంధనను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం బద్వేలు శాసన సభ్యురాలు డి. సుధ మరియు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కె.రితీష్ కుమార్ రెడ్డి లను ఎస్టియు నాయకులు కలిసి మెమొరాండం సమర్పించారు. టెట్ అనేది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు గుదిబండలా మారిందని వారు తెలిపారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 2009 తర్వాత ఉపాధ్యాయులుగా నియామకాలు పొందిన వారికి టెట్ అవసరం లేదన్నారు.కానీ సుప్రీంకోర్టు ఆదేశాలపై రివ్యూ పిటిషన్ గాని లేదా చట్టసవరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సీనియర్ ఉపాధ్యాయులు డీఎస్సీ ద్వారా ఎంట్రెన్స్ పాసై, కలెక్టర్ల అధ్యక్షతన ఇతర సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో నియమింపబడిన ఉపాధ్యాయులందరినీ టెట్ రాయమనడం ఎంతవరకు సమంజసమని వారు పేర్కొన్నారు. 40,50 సంవత్సరాల వయస్సు నిండిన ఉపాధ్యాయులను వారు బోధించే సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టుల సిలబస్ తో కూడిన టెట్ పరీక్ష రాయమనడం సమంజసం కాదన్నారు. ఏఐఎస్టిఎఫ్, ఏఐఎఫ్ఇటివో లాంటి జాతీయస్థాయి ఉపాధ్యాయసంఘాలు ఇన్ సర్వీస్ టీచర్స్ తరపున సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయని, అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేసేలా కృషి చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే మరియు టిడిపి ఇన్చార్జి మాట్లాడుతూ న్యాయ సమ్మతమైన ఉపాధ్యాయుల ఆవేదనను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయులు అందరిని టెట్ నుండి మినహాయించేలా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడంతోపాటు,అవసరమైతే చట్ట సవరణ చేసేలా తమ వంతు కృషి చేస్తామన్నారు.ఇప్పుడు జరుగుతున్న మొదటి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు తలకు మించిన భారంలా తయారైందని , వాటిని విద్యాశాఖ ఉన్నతాధికారులు సమీక్షించి, సబ్జెక్టు బోధించే నిపుణులతో ప్రశ్నా పత్రాలు తయారు చేయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి, జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లు పి.వి.కృష్ణారెడ్డి ఎన్.వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు చింతం రెడ్డి రామచంద్రారెడ్డి, రీజనల్ కన్వీనర్ ఎం సుబ్బరాయుడు, కోకన్వీనర్ రెడ్డివరప్రసాద్ మరియు బద్వేలు, గోపవరం, బి.మఠం, అట్లూరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలసీమకు బిజెపి ఒక శనిగ్రహం..

వేంపల్లె నవంబర్ 18 (ప్రభాత వార్త )



రాయలసీమకు బిజెపి ఒక శని గ్రహంలా, వైకాపా ,టిడిపిలు రాహు కేతువులుగా దాపురించాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ పార్టీల పాలనలో రాయలసీమకు అనేక మోసాలు, ద్రోహాలు, అన్యాయాలు జరిగాయన్నారు. రాయలసీమ ప్రాంతం అటు రాష్ట్రంలోనే కాక ఇటు దేశంలో కూడా అత్యంత వెనుకబడ్డ ప్రాంతమని శివరామకృష్ణ కమిషన్, శ్రీకృష్ణ కమిషన్ తదితర అనేక నివేదికలు స్పష్టం చేశాయన్నారు. నవంబర్ 19వ తేదీన ప్రధానమంత్రి రాయలసీమ ప్రాంతంలోని పుట్టపర్తికి ,ముఖ్యమంత్రి రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లా కమలాపురానికి వస్తున్నారు. కనీసం ఈ సందర్భంగా నైనాసరే వీరి హయాంలో రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందాలని అన్నారు. రాష్ట్రం తో పాటు రాయలసీమకు ప్రత్యేక హోదా సంజీవని, రాయలసీమకు, ఉత్తరాంధ్ర కు బుందేల్ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మాణం, దుగ్గరాజపట్నం వద్ద మేజర్ ఓడరేవు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాయలసీమ ను అభివృద్ధి పథంలో నడిపించాలని తులసిరెడ్డి పేర్కొన్నారు.

## జనగణనతో పాటు కులగణ

రాజంపేట ,నవంబర్ 18 ప్రభాతవార్త



దేశంలో జనగణనతో పాటు కులగణన జరపాలని సిపిఐ డిమాండ్ చేసింది. సిపిఐ రాష్ట్రసమితి పిలుపు మేరకు మంగళవారం రాజంపేట బైపాస్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్ల అణగారిన వర్గాలకు న్యాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కావాల్సింది మతగణన కాదు – కులగణన అని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు నిర్ధారించాలి, సీట్ల పంపకం కాకుండా దేశ సంపదలో సమాన పంపకం జరగాలని డిమాండ్ చేశారు.స్వతంత్ర భారతంలో ఇప్పటికీ అనేక కులాలకు స్వాతంత్ర ఫలాలు అందలేదని అన్నారు.చాలా తక్కువ జనాభా ఉన్న కులాలు రాజకీయ ఆధిపత్యాన్ని సాధించి పాలక వర్గాలుగా మారగా, 80 శాతం వరకు జనాభా కలిగిన మిన్న కులాలు మాత్రం అణగారిన స్థితిలో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు నాగేశ్వరరావు, రమణ, మస్తాన్, వెంకటయ్య, హరి, నరేష్ , శివ ఉదయ్ శ్రీను, శివ, మహేష్ పాల్గొన్నారు.

## చిన్నరెడ్డప్పరెడ్డిని పరామర్శించిన మాజీ సీఎం కిరణ్

కలికిరి, నవంబరు 18, ప్రభాతవార్త:



మండలంలోని పల్లవోలు పంచాయతీకి చెందిన చిన్నరెడ్డప్పరెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కలికిరిలోని కపిలేశ్వర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రెడ్డప్పరెడ్డి ఆయన సోదరుడు చిన్నపరెడ్డి సోదరులు నల్లారి కుటుంబానికి ముఖ్య అనుచరులు. చిన్నరెడ్డప్పరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం తెలిసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఆసుపత్రికి చేరుకొని చిన్నరెడ్డప్పరెడ్డిని, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నరెడ్డప్పరెడ్డికి వైద్యులు అందిస్తున్న చికిత్సలపై వైద్యాధికారి విష్ణుశివ ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం బీజేపీ సీనియర్ నాయకులు రెడ్డప్పరెడ్డి, మాజీ సీఎం పీఏ కృష్ణప్ప, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## లాటరీ టికెట్ల విక్రేతలు అరెస్ట్

కలికిరి, నవంబరు 18, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో అక్రమంగా లాటరీ టికెట్లు విక్రయిస్తున్న వారిపై మంగళవారం స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, కలికిరి పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. కలికిరి పంచాయతీలో ఎల్లమ్మ దేవత ఆలయం సమీపంలో సాయివంశీని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి రూ.1970 స్వాధీనం చేసుకున్నారు. సోమల మార్గంలో ఉన్న వీరభద్రయ్య నుంచి రూ.2500 నగదు, తేరువీధిలో ఉన్న విశ్వనాథలు లాటరీ టికెట్లు విక్రయిస్తుండడంతో వారిని అరెస్టు చేస వారిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్పై మహబూబ్‌బాషా తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ బ్రాంచ్ హెడ్‌కానిస్టేబుల్ మునిరత్నం, పోలీసులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ

పీలేరు , నవంబర్ 18 ప్రభాతవార్త:

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సర్పంచ్ చిన్న కొండయ్య నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని మేళ్లచెరువు పంచాయతీలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి పేద వైద్యవిద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యంగా 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేశారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాల కోసం మెడికల్ కళాశాలలు కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రవికుమార్ నాయుడు. వెంకటరమణ నాయుడు. బొజ్జయ్యనాయుడు. శీనురెడ్డి. సురేంద్రరెడ్డి, శ్రావణ్ కుమారా నాయుడు. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



కోటిసంతకాల సేకరణలో వైఎస్సార్సీపీ నాయకులు

## ఇద్దరికీ స్వల్పగాయాలు

రామసముద్రం,నవంబర్18 ప్రభాతవార్త

రామసముద్రం మండలం ఎర్రబోయినపల్లికి చెందిన కులగిరి వెంకటప్ప (45) చెంబకూరు నుంచి ఆటోలో తన స్వగ్రామానికి వస్తుండగా, ఎలకపల్లికి గ్రామానికి చెందిన దినేష్ ఎలకపల్లి మలుపు వద్ద ఎదురుగా వచ్చిన ఆటోను బైక్ తో ఢీకొన్నాడు. ఈ ఘటనలో ఇద్దరికీ స్వల్పగాయాలు కాగా, ఆటో–బైక్ పూర్తిగా దెబ్బతిన్నాయి. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మేఐహెల్ప్యు ఫౌండేషన్ ద్వారా అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 18ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు గుర్తుతెలియని యాచకుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,అహమ్మద్ హుస్సేన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు మైఖేల్ బాబు ,కిరణ్ కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జన గణనలో కుల గణన చేపట్టాలి



పులివెందుల , నవంబర్ 18, ప్రభాత వార్త :

జనగణనలో కులగణన చేపట్టాలని చేపట్టాలి అని దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను అరికట్టాలి సిపిఐ పులివెందుల ఏరియా సమితి సభ్యులు డిమాండ్ చేశారు. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరవం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా రాష్ట్ర జిల్లా పార్టీల ఆదేశానుసారం సిపిఐ పులివెందుల ఏరియా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం అనంతరం ఆర్డిఓ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయని దేశంలో మతోన్మాద పాలన సాగుతుందని అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయన్నారు. గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయారనీ తెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందనీ అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఏరియా నాయకులు మల్లికార్జున రెడ్డి, యువజన సంఘం నాయకులు నరేంద్ర, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## హోటల్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాడితే కఠిన చర్యలు

వేంపల్లె నవంబర్ :18:(ప్రభాత వార్త)

గృహ వినియోగం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్లను వాణిజ్య ప్రయోజనాల కోసం హోటళ్లలో, టీ స్టాళ్లలో అక్రమంగా ఉపయోగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని పులివెందుల ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ సుధీర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన రెవెన్యూ ఇన్స్పెక్టర్ లోకేష్, రెవెన్యూ సిబ్బందితో కలిసి పట్టణంలోని మార్కెట్ ప్రాంతం, బస్‌స్టాండ్ పరిసరాలు, నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న పలు హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల సందర్భంగా అనేక హోటళ్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చట్టవిరుద్ధంగా వినియోగిస్తున్నందుకు మొత్తం 44 సిలిండర్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత హోటల్ యజమానులపై కేసులు నమోదు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ సుధీర్ మాట్లాడుతూ హోటళ్లలో వాణిజ్యంగా చేసే వంటకాలకు తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. డొమెస్టిక్ సిలిండర్లు గృహ అవసరాల కోసం ప్రభుత్వం సబ్సిడీతో అందించే సదుపాయం. ఈ సదుపాయాన్ని దుర్వినియోగం చేయడం చట్టవిరుద్ధం. అటువంటి హోటళ్లపై కఠిన చర్యలు మాత్రమే కాదు, నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని హెచ్చరించారు. నిరంతర తనిఖీలు, ఆకస్మిక దాడులు కొనసాగుతాయి. ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవు. వ్యాపారులు నిబంధనలు పాటించి కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలని సూచించారు. ఈ దాడులలో వీఆర్వోలు రవికుమార్, యుగంధర్, ఓబయ్య, సుబ్బరాయుడు, బషీర్, వెంకటరమణ, దేవదాసు, మునెయ్య, ఈశ్వరయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### బిజెపి నాయకులు మోడం వీరాంజనేయ ప్రసాద్

రాయచోటి నవంబర్ 18 ప్రభాతవార్త



ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకులు మోడం వీరాంజనేయ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వీరాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ సొంత స్థలము లేదా ప్రభుత్వం నుండి పొందిన పట్టా స్థలంలో ఈ గృహాలు నిర్మించుకోవాలనుకునే అర్హులైన లబ్ధిదారులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రూ 2,50,000 ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు అర్హులైన గ్రామ మున్సిపల్ వార్డు సచివాలయాలలో మీ వివరాలను ఈనెల 30వ లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పం అన్నారు.

## నేటి నుంచి సత్య సాయిబాబా శతవర్ష జన్మదిన వేడుకలు

వేంపల్లె :నవంబర్ 18:(ప్రభాత వార్త)

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదినోత్సవం సందర్భంగా నేటి నుంచి ఆయా వేడుక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వేంపల్లె శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్ వెల్లడించారు. ఈనెల 19న స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్ ల పంపిణీ, 20న ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం, వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు, అన్నప్రసాదం ఏర్పాటు చేయడమైనది. 21న మొక్కలు నాటడం, పేదలకు అన్నప్రసాదం, 22న పేదలకు వస్త్రాల పంపిణీతో పాటు పేదలకు అన్న ప్రసాదం, 23న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదినోత్సవం సందర్భంగా ఓంకారం, సుప్రభాతం, నగర్నసకీర్తన, అభిషేకం తదితర విశేష పూజలు, స్వామి వారి చిత్రపటంతో మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవం భక్తి పాటలతో కోలాటం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం మహా నారాయణ సేవ ( సర్వులకు అన్న ప్రసాదం) నిర్వహించబడును. ఈ వేడుక కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దత్తత ద్వారా మాతృత్వం పొందవచ్చు.

చిట్వేలి,నవంబర్ 18, ప్రభాతవార్త:




దత్తత గూర్చి అవగాహన కల్పిస్తున్న అధికారిని

పిల్లలు లేని దంపతులు దత్తత ద్వారా మాతృత్వం పొందవచ్చని జిల్లా బాలల పరిరక్షణ విభాగ సంరక్షణ అధికారిని రామలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో మరియు కస్తూర్బా గాంధీ పాఠశాలలో అంతర్జాతీయ దత్తత మహోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని అందుకు చక్కని పరిష్కారం దత్తత అని అన్నారు. పిల్లలు లేని తల్లిదండ్రులు దత్తత పొందడానికి పూర్తి చేయవలసిన ధ్రువపత్రాలు గురించి వివరించారు. అనాథ పిల్లలు,వదిలివేయబడ్డ పిల్లలు,అప్పగించబడిన పిల్లలకి మరియు రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లలు లేని తల్లిదండ్రులకు ప్రేమను పంచే కుటుంబాన్ని ఏర్పాటు చేయడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు.018 వయసుగల పిల్లలను ఎవరైనా అనాధికార దత్తత తీసుకున్నట్లయితే,1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు వారి సమాచారాన్ని తెలుపువచ్చన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సంరక్షణ అధికారిని రామలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు, ఉపాధ్యాయులు శివ నారాయణ మధు, రమాదేవి, నాగలక్ష్మమ్మ, కెజిబివి ప్రిన్సిపాల్ తులసి, సిబ్బం ది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ బగాయిలు చెల్లించండి

దువ్వూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చల్లబసాయి పల్లె, దువ్వూరు ఎస్సి కాలనీలో ఉన్న ప్రజలు తమ విద్యుత్ బకాయిలు చెల్లించాలని ట్రాన్స్ కో ఎఈ రాజకుమార్ తెలిపారు. విద్యుత్ బకాయిల వసూలు కోసం బుధవారం మండల స్థాయి విద్యుత్ అధికారులు అంతా ఈ రెండు కాలనీలలో పర్యటిస్తారని, ఉదయం దువ్వూరులోనూ మధ్యాహ్నం చల్లబసాయి పల్లె కాలనీలలోకి వస్తారని అన్నారు. ప్రజలు బకాయిలు చెల్లించి సహకరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఉచిత విద్యుత్ అందిస్తామని ఆ మొత్తం కాకుండా అధికంగా వాడిన మొత్తానికి విద్యుత్ సంస్థకు చార్జీలు చెల్లించవలసి ఉందన్నారు. చెల్లించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

బ్రహ్మంగారిమఠం నవంబర్ 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొత్త బసాపురం గ్రామంలో బేటి బచావో, బేటి బడావో కార్యక్రమాన్ని అంగన్వాడి సిడిపిఓ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రామచంద్రారెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలను అరికట్టాలని ఎక్కువ శాతం బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టే విధంగా చూడాలని అంగన్వాడి కార్యకర్తలు, మహిళ పోలీసులు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. అదేవిధంగా వరకట్నం వేధింపులు తగ్గాయని బాల్య వివాహాలు ఎక్కువ అవుతున్నాయని చిన్న వయసులో పెళ్లిళ్లు అయితే అమ్మాయికి ప్రమాదకరమై, గర్భం ధరించినప్పుడు డాక్టర్ల వద్ద స్కానింగ్ చేయించుకొని మగ పిల్లవాళ్ళు అయితే ఉంచుకోవడం ఆడ పిల్ల అయితే గర్భాన్ని తొలగించండి జరుగుతుందని ఆ విధంగా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలను సమానంగా చూడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు యల్లటూరి సాంబ శివారెడ్డి,మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు ప్రత్యూష, నాగలక్ష్మి, సౌజన్య ,మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు, మహిళ పోలీసులు, ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన వల్ల ఒరిగేదేంటి

బద్వేలు,నవంబర్ 18, ప్రభాతవార్త



సిఎం చంద్రబాబు పర్యటన వలన ఒరిగిందేమీ లేదని కడప జిల్లాలతో పాటు రాయలసీమకు నిధులు రాబట్టడంలో ఈ ప్రాంత టిడిపి నేత లు వైఫల్యం చెందారని, కడప రా యలసీమ అభివృద్ధిని విస్మరిస్తే చరి త్ర హీనులుగా మారతారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య హెచ్చరిక చేశారు. మంగళవారం స్థానిక భగత్ సింగ్ నగర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏ ర్పాటై 17 నెలలైనా కడపకు ముచ్చటగా మూడోసారి వస్తున్నారని ఆయన రా క వల్ల కడపకు గాని రాయలసీమ జిల్లాలకు గాని ఒరిగిందేమిటని ప్రశ్నిం చారు. 8 నెలల క్రిందట మహానాడు జరిపి పూర్తి అవుతుందని ఈ మహానా డులో లక్షలాదిమంది ప్రజల సమక్షంలో పది రోజులలో కడప ఉక్కు ఫ్యాక్టరీ ని ప్రారంభిస్తామని ఆరోజు చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. సం పాదన సృష్టిస్తామని వాగ్దానం చేసి అధికార పీఠం చేదకిచ్చుకున్న త ర్వాత బడుకు బలహీన వర్గాలు ఎ స్సీ లు, ఎస్టీలు వాళ్ల సంక్షేమ పథ కాలను ఆపేసి సంపదను సృ ష్టిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమం లో జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ ,చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, అనిల్, బాబు, రామరాజు, శివరాం , పాండు, ఓబులేష్ పాల్గొన్నారు.

DOCUMENT LOST

I, LAKKOJI TARUNENDU SEKHAR, S/o. Lakkoji Siva Lingachari, resident of D.No.10-117, White House Road, Beside Raghavendra School, Teachers Colony, Proddatur Town & Mandal, YSR Kadapa District, A.P. I lost original Sale deed dated 21-11-1978 bearing document No:4190/1978 While I was travelling from my house to Andhra Pradesh Grameena Bank, Mydukur Road Branch, Proddatur, Opposite to Lakshmi Nagar, Mydukur Road, Proddatur Mandal. If found by anybody please inform to above address.

# పులివెందుల వార్డు సచివాలయాల్లో ఎమ్మెల్సీ ఆకస్మిక తనిఖీలు

పులివెందుల నవంబర్ 18, ప్రభాతవార్త :

పట్టణంలోని వార్డు సచివాలయాలను ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవల నాణ్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్థితి, సిబ్బంది హాజరు మరియు పనితీరును ఎమ్మెల్సీ పరిశీలించారు. సిబ్బందితో సమావేశమై పలు అంశాలను ప్రశ్నించారు. మొదటగా పట్టణంలోని ఉలిమెళ్ళ, చెన్నారెడ్డి కాలనీ, మరియు గుంతబజార్ వార్డు సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించి, ఎంతమంది పనిచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల నియమితమైన కార్యకలాపాలు, సోమవారం గ్రీవెన్స్‌డే కి ఎలాంటి అంతరాయం లేకుండా జరుగుతుందా? ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అభ్యర్థనలు పరిష్కరించేందుకు అధికారులు ఎంత మేరకు స్పందిస్తున్నారా? వంటి అంశాలపై వివరాలు సేకరించారు. ముఖ్యంగా ప్రభుత్వ సేవలకు సంబంధిం చిన సదరన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించి, అది సజావుగా అమలవుతుందా లేదా అని ఆరా తీశారు. హెల్త్ కార్డులలో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడానికి సంబంధించి పోర్టల్‌లో ఆప్షన్ అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం జరుగుతోందని సిబ్బంది ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ అత్యంత కీలక మని, ప్రజలు ఎదుర్కొంటున్న సాంకేతిక మరియు పరిపాలనా సమస్యలను త్వరితగతిన పరిష్క రించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


వార్డు సచివాలయ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

## బహుజనులను ఏకం చేస్తాం.

కాశినాయన నవంబర్ 18 ప్రభాతవార్త:



బహుజనులను ఏకం చేస్తాం అని బీసీ యాదవ సంఘం రామచంద్రయ్య యాదవ్ అన్నారు మంగళవారం మండలంలోని చెన్నవరం కత్తెర గండ్ల గ్రామ సమీపాన ఉన్న సగిలేరు నది ఒడ్డున వెలిసిన శివాలయ ప్రాంగణంలో బీసీ యాదవ సంఘం సంఘ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నలుమూల గ్రామాల నుండి భారీగా చేరుకున్న యాదవ సంఘం సోదరులు, నాయకులు మహిళలు ధన్యవాదంలు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బహుజనులు అందరిని ఏకం చేసి వారి హక్కులను కాపాడడం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్న బీసీ సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్ర విద్యార్థులకు పుస్తకాల వితరణ

పెద్దమండెం నవంబర్ 18 ప్రభాతవార్త



మండలంలోని భవిత కేంద్ర విద్యార్థులకు పెద్దమండెంకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు కాల్వగడ్డ అక్బర్ బెగ్ విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లో స్కేలు అంద చేశారు. పేదవిద్యార్థులకు తన వంతు సాయంగా పాఠ్యపుస్తకాలను అందజేయడం మంచి కార్యక్రమమన్నారు. విద్యార్థు ఎంతో మంది విద్యను అభ్యసిస్తున్నారని వారికి ఇలాంటి సహాయ సహకారాలు దాతలు సహాయం చేయడం ఆనందాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో విద్యార్థులకు పోటీలు

తంబళ్లపల్లె నవంబర్ 18 ప్రభాతవార్త :



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల లో భాగంగా తంబళ్లపల్లె ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. ఎంపీపీ పాఠశాల తో పాటు ఆదర్శ పాఠశాలలో చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ శ్రీనివాసులు, ఆదర్శ రెస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు విజ్ఞానం, వికాసం, క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జిలాని భాష, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్లు మెటీరియల్ అందజేయండి

సుండుపల్లె, నవంబర్ 18, ప్రభాతవార్త :

మండల ఏపీ సిఆర్‌పిఎఫ్ కుటుంబ సభ్యులు మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్ కలిసి ఎపిఎస్‌డిసిఎల్ సిఎండి లోతేటి. శివశంకర్‌ను కలిసి మండలంలోని పలు సమస్యలను విన్నవించారు. మండలంలో రైతులు విద్యుత్తు సౌకర్యం కోసం చాలా ఇబ్బంది పడుతున్నారని రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు కోసం డబ్బులు సకాలంలో కట్టుకున్నారని, కానీ తక్కువ ట్రాన్స్ఫారాలు మంజూరు అయ్యాయని డబ్బులు కట్టిన రైతులు చాలా మంది ఉన్నారు వారికి సకాలంలో మెటీరియల్స్ ట్రాన్స్ఫారాల మంజూరు చేయాలని సిఎండికి చెప్పగా సకాలంలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిఆర్పిఎఫ్ జిల్లా అగ్రికల్చర్ అధ్యక్షులు అమృనాయక్ ఏపీ సిఆర్పిఎఫ్ మండల అధ్యక్షులు మని సిద్దయ్య పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సిద్దవటం, నవంబర్ 18 ప్రభాతవార్త



విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిణి లక్ష్మీనారాయణ తెలిపారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు 30 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. చిన్నపిల్లలకు కావలసిన వినోదం, పెద్దవారికి కావలసిన ఆధ్యాత్మిక పుస్తకాలు అందుబాటులో ఉండే ఏకైక నిలయం గ్రంథాలయమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు గ్రంథాలయాలకు వెళ్లే అలవాటు చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం లోని శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఉపాధ్యాయులు కృష్ణ, శ్రీ వాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

సిద్ధవటం, నవంబర్18 ప్రభాతవార్త



మండలంలోని మాచుపల్లి గ్రామం శాంతినగర్‌లో అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం వైభవంగా నిర్వహించారు మంగళ వాయిద్యాలు నడుమ అయ్యప్ప స్వామి పుర వీధుల్లో విహరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అయ్యప్ప స్వాములు మహిళల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిని ప్రథమ దశలోనే నివారించవచ్చు

బద్వేలు, నవంబర్ 18, ప్రభాతవార్త



కుష్టి వ్యాధిపై భయ పడవలసిన అవసరం లేదని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. మండలంలోని గాండ్ల తిమ్మాయ పల్లెలో మంగళవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం, లార్వా, ఫీవర్, ఇంటింటి సర్వే జరిగింది. ప్రతి ఇంటిని దర్శించి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు, లార్వాను పూర్తిగా నివారించడం, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వైద్య సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, రాగి మచ్చలు కలిగి స్పర్శ లేకుండా ఉన్నట్లయితే కుష్టి వ్యాధి అన్నారు. మచ్చలు స్పర్శ ఉన్నట్లయితే భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ సర్వే ఈనెల 17వ తేదీన ప్రారంభమైందని, 30వ తేదీతో ముగుస్తుంది అన్నారు. మచ్చలపై ప్రతి ఇంటిని దర్శించి ,వివరాలను ఇంటిపై రాయడం జరుగుతుందన్నారు. మండలంలో జ్వరాలు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో ప్రతి ఇంటిని సిబ్బంది సర్వే చేయునట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎంలు వాణి, మహాలక్ష్మిలు, ఆశాలు పాల్గొన్నారు.

## గాయపడిన కుటుంబానికి ఆర్థిక సహాయం

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 18 ప్రభాత వార్త



నెల 16వ తేదీన లకిరెడ్డిపల్లి లోని కోర్టు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన అజయ్ కుటుంబానికి నలంద కరస్పాండెంట్ బాలసుబ్రమణ్యం వెంకటరమణ 6 వేలు ఆర్థిక సహాయం మంగళవారం కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా గాయపడిన విజయ్ కి మెదడుకు దెబ్బ తగలడంతో ఆ కుటుంబాన్ని చికిత్స చేయించుకోలేదని వేడుకున్నారు దీంతో దాతలు నలంద హైస్కూల్ యాజమాన్యం కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసింది మరికొందరు ఈ పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని వారు కోరారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : సిపిఐ

పెనగలూరు నవంబర్ 18 ప్రభాతవార్త



అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మతోన్మాదశక్తులు నుండి కాపాడుకుందామని సిపిఐ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ మాటాడుతూ మన దేశంలో దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులు, హత్యలకు తెగబడుతున్నారని, ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా మారాయని, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు మనమంతా నడుంకట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ డిహెచ్‌పిఎస్ మండల కార్యదర్శి పి శివశంకర్ వ్యవసాయ కార్మిక సంఘం పెనగలూరు మండల కార్యదర. రేవూరి కృష్ణయ్య మండల కార్యవర్గ సభ్యుడు రేవూరి శంకరయ్య. ఎస్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వాతి నక్షత్ర వేడుక

తొండూరు నవంబర్ 18 ప్రభాతవార్త :

గ్రామంలో పాటి మీద వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వాతి నక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతినెల స్వాతి రోజున ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అదేవిధంగా ఈరోజున గణపతి పూజతో ప్రారంభం చేసి లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేకము నిర్వహించి ప్రత్యేక అలంకరణలో స్వామివారు దర్శనం ఇవ్వడం జరిగింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అందరూ పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తమ ముక్కులను తీర్చుకున్నారు అనంతరం స్వామి వారిని పల్లకిపై గుడి చుట్టూ ప్రదక్షణ గా భజన, మరియు మంగళ వాయిద్యాలతో కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## దళితుల జోలికొస్తే సహించం

### మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి హరి

పీలేరు నవంబర్ 18 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న వి.హరి

నియోజకవర్గంలోని కలికిరిలో మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు యమల సుదర్శన విచ్చేసి మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి హరితో కలిసి మాట్లాడుతూ దళితుల జోలికొస్తే సహించబోమని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. దళితులు కష్టపడి పని చేసుకుంటూ సమాజంలో బ్రతుకుతున్నారని, అలాంటి వారిపై అగ్రవర్ణాల కులస్తులు దాడులు చేస్తే ఊరుకోమన్నారు. త్వరలోనే పీలేరు ఎమ్మెల్యేని కలిసి దళితుల భూములపై జరుగుతున్న భూ కబ్జాదారులపై వినతి పత్రం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల మోహన, మనోహర తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించండి

పెనగలూరు నవంబర్ 18 ప్రభాతవార్త



మండలంలోని చక్రంపేట గ్రామంలో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేటప్పుడు పాఠశాల వదిలినప్పుడు ఈ రెండు సమయాలలో ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించాలని మండల టిడిపి నాయకులు కాకర్ల నాగేశ్వరరావు కేఎన్ఆర్ పోలిన శేషయ్య నాయుడు సోమవారం ఎస్సై కే రఘురాంను కోరారు. ఈ సందర్భంగా ఎస్సైకి శాలువా కప్పి మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. అనంతరం ఎస్సై మండల పరిస్థితులపై వాకప్ చేసి నాయకులు కోరిన సమస్యపై దృష్టి సారిస్తానన్నారు.

## పోరాట ఫలితమే మున్సిపల్ ఖజానాకు జమ

ప్రొద్దుటూరు నవంబర్ 18 ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీక్షల పోరాట ఫలితమే ఎగ్జిబిషన్ గుత్తేదారుడు 54 లక్షలు మున్సిపల్ ఖజానాకు జమ చేశారని మిగిలిన 34 లక్షలు జీఎస్టి చెల్లించాల్సి ఉందని ఆ బకాయిలపై కూడా కోర్టులో పోరాటం చేస్తున్నామని అంతవరకు తాము చేపట్టిన దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎగ్జిబిషన్ వేలంపాటలో దక్కించుకున్న గుత్తేదారుడు మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ 88 లక్షలను ఎగ్గొట్టే ప్రయత్నం చేశారు. మున్సిపల్ కమిషనర్ నిబంధనలు అతిక్రమించారంటూ వైసిపి హైకోర్టులో పోరాటం చేస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్‌కు కోర్టు నుండి ఒత్తిడి పెరగడంతో చేసేదేమీలేక గుత్తేదారు నుండి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారన్నారు. వైసిపి నాయకులు మహిళ నేతలు కార్యకర్తల పోరాట ఫలితమే గుత్తికారుడు 54 లక్షలు జమ చేశారని, ఇంకా 34 లక్షలు జీఎస్టీ చెల్లించాల్సి ఉందన్నారు. టిడిపి మాజీ ఇంచార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి చేసిన ఆరోపణలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ప్రవీణ్ శిఖండి పాత్ర పోషిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రవీణ్ ఏనాడు ప్రజా పోరాటాలు చేయడం చూడలేదన్నారు. కేవలం పత్రికా సమావేశాల ద్వారా తమపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి వైస్ చైర్మన్ సి ఎస్ ఖాజా మోహన్ కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి అనిల్ కుమార్ రావుల కొల్లు అరుణ గుర్రం లావణ్య వైసీపీ నాయకులు డీలర్ ఆంజనేయులు వైసిపి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్లదేసి జంగమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

పీలేరు నవంబర్ 18 ప్రభాతవార్త:


మాట్లాడుతున్న డీఆర్వో మధుసూదన్ రావు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను గడువు లోపు పరిష్కరించాలని డీఆర్వో కె. మధుసూదనరావు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం నుంచి పీజీఆర్ఎస్లో 116 అర్జీలు వచ్చాయని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించరాదన్నారు. ఓటరు జాబితా సవరణలో పీలేరు అసెంబ్లీ 163 నియోజకవర్గంలో పీలేరు మండలం వెనుకబడి ఉందన్నారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వీఆర్వో గ్రామాల్లోకి వెళ్లాలని, ప్రజల నుంచి చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివకుమార్, డీటీ ప్రసాద్, ఫిర్యాదులు రాకుండా ఆర్ మురగయ్య, ఏఎస్ వో రెడ్డెప్పనాయుడు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్ర మృతులకు చింతల నివాళి

పీలేరు, నవంబర్ 18 ప్రభాతవార్త:


ప్రార్థనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

పవిత్ర మక్కా పుణ్య క్షేత్ర సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన యాత్రికులకు పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మక్కా మృతుల ఆత్మ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇస్లాంలో మక్కాయాత్ర ఎంతో పవిత్రమైనదని, ఈ యాత్రతో యాత్రికుల జీవితం పునీతం అవుతుందన్నారు. పవిత్ర ఉమ్రా యాత్ర మృతుల పాలిట అంతిమయాత్ర కావడం బాధాకరమని, మృతుల ఆత్మకు శాంతి కలగాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల వైసీపీ అధ్యక్షులు పులి శివా రెడ్డి, ముక్తియార్ అలీ ఖాన్, మౌల్వీలు అయ్యుబ్ సాహెబ్, సైపుల్లా సాహెబ్, నాయకులు నీళ్ల భాస్కర్, అబ్దుల్ కలీమ్, అప్పల్ల, కువైట్ ఇబ్రహీం, మహబూబ్ బాషా, ఆనంద్, చికెన్ మస్తాన్, జబ్బార్ సాహెబ్, టైలర్ బాషా,సమీ, మున్నా, షాహిద్, అల్లీ, అహ్మద్ బేగ్, అమీన్ పీర్, మదన్మోహన్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు ఘన సన్మానం

పెనగలూరు నవంబర్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ సంతాన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం పండగ భజన, కోలాటం కళాకారులకు పొత్తపి గ్రామానికి చెందిన చింతలపూరి కొండయ్య అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. యనమల నరసింహులు, తిప్పన రామచంద్రయ్య, దాసరి సుబ్బరాయుడు, ఇడమడకల సుబ్రహ్మణ్యం, కాకేటి శంకరయ్యలకు సాలువలు కప్పి సత్కరించారు.

## రెవెన్యూ, బివైఎస్ పరస్పర పోలీసులకు ఫిర్యాదులు

### తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనలు

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :


ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

ఓ సంఘటనకు సంబంధించి తహశీల్దార్, బహుజనయువసేన నాయకులు పరస్పరం పోలీసులకు ఫిర్యాదులు చేసుకొన్న విషయం మంగళవారం చోటు చేసుకొంది. రైట్ ఇన్‌ఫర్‌మేషన్ యాక్టు (ఆర్‌టిఐ) కింద సమాచారంకు సంబంధించి రైతు జయకుమార్ తహశీల్దార్ కార్యాలయంకు వెళ్ళారు. రైతుకు సహాయ సహకారం కోసం బహుజన యువసేన రాష్ట్ర అద్యక్షుల పునిత్ వెళ్లారు. అక్కడ డిప్యూటి తహశీల్దార్‌గా ఉన్న అధికారి సరైన సమాచారం ఇవ్వకపోవడంతో కొద్దిసేపు ఇద్దరి మధ్య వాగ్వివాదాలు జరిగాయి. ఆ సమయంలో తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి విధులకు ఆటంకం కలిగిస్తున్నారంటూ వారిపై ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద కొద్దిసేపు ఆందోళన నెలకొంది. పోలీసులు సైతం తహశీల్దార్ కార్యాలయం వద్దకు విచ్చేయడం జరిగింది. వెంటనే బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ కూడా అనుచర వర్గం, రైతులు, ప్రజలతో కలసి తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డిపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ కార్యాలయంకు వచ్చే ప్రజలను అవమానంగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తిస్తున్న తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బహుజన యువసేన ఆద్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విదంగా రెవెన్యూ అధికారులు, బివైఎస్ నాయకులు పరస్పర ఫిర్యాదులు చేసుకోవడం పట్టణంలో చర్చనీయాంశమైంది.

## రైల్వేలైనుకు నిధులు మంజూరు చేయాలి

సుండుపల్లె, నవంబర్ 18, ప్రభాతవార్త :

రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడప నుంచి రాయచోటి, మదనపల్లె మీదుగా బెంగుళూరు రైల్వే లైన్ నిర్మాణమునకు 100 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడానికి రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సిఎం చంద్రబాబు, రాయలసీమ ప్రాంతం పార్లమెంట్ సభ్యులు, శాసనసభ, శాసనమండలి సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ప్రధాని నరేంద్ర మోడీ రాయలసీమ పర్యటనకు వస్తున్న సందర్భంగా రైల్వేలైన్ నిర్మాణం పనులకు నిధులు కేటాయిస్తూ ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ముఖ్యంగా అన్నమయ్య జిల్లా ప్రజా ప్రతినిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన బలంగా ఒత్తిడి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పొలం పిలుస్తోంది రైతులకు ఎంతో ఉపయోకరం

లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 18 ప్రభాతవార్త



పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ పేర్కొన్నారు. సోమవారం దిన్నెపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాజకుమారి మాట్లాడుతూ వరి పొలాలను పరిశీలించి సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు అనూష రైతు సేవ పావని, మాబ్జాన్, దిన్నెపాటి ఓబులేసు, సంజీవ రాజు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో ప్రజారోగ్యం చర్యలు శూన్యం

పీలేరు నవంబర్ 18 ప్రభాతవార్త:


తహసిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మదనపల్లిలో గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా జరిగిన కిడ్నీ రాకెట్ కుంబకోణం నేపథ్యంలో పీలేరు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణపై ప్రభుత్వం దృష్టిసారించాని మాలమహానాడు కాంగ్రెస్ పార్టీ దళిత బహుజన విద్యార్థి విభాగం నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ శివ కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో కూడా పలుమార్లు ఇలా జరిగాయని, దీనికి కారణం పగడ్బందీ చర్యలు తీసుకోకపోవడం, మరోసారి పునరావృతం కాకుండా ఆసుపత్రులు మూసివేయడం సంబంధిత వైద్యఆరోగ్యశాఖ విధి కానీ జిల్లా ఆరోగ్యశాఖ తమకేం సంబంధం లేనట్లు వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, దళిత బహుజన విద్యార్థి విభాగం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్, మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, మద్దెల వినోద్ మధ్యలో వినోదన కుమార కుమార్, పల్లం వెంకటరమణ పాల్గొన్నారు.

## జనగణనతో పాటు కులగణన నిర్వహించాలి : సిపిఐ

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

దేశంలో జనగణనతో పాటు కులగణనను నిర్వహించి సామాజిక న్యాయం చేకూర్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణప్ప, మురళిలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. జనగణన, కులగణన నిర్వహించి జనాభా దామాసి ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సీట్లు పంపకాల్లో కాకుండా సంపదల్లో పంపకాలు జరగాలన్నారు. ఐక్య పోరాటాల ద్వారానే అనగారిన వర్గాలకు రాజ్యాధికారం సాధ్యం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల ప్రాతిపదికన రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ఆయన కరారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, తిరుమలదేవ, సాయికిరణ్, గంగాధర్, హరి, నరసింహులు, ప్రసాద్, రవిలు పాల్గొన్నారు.

## ఈనెల 20 తేదీన ఏక్తా యాత్ర..

కడప కార్పొరేషన్ నవంబర్ 18 ప్రభాతవార్త:




భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఏక్తా దివస్ ఉత్సవాలు జరుగుతున్నాయని బిజెపి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. అందులో భాగంగానే కడప నగరంలో ఈనెల 20వ తేదీన సభాప్రాంగణం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం కడప బిజెపి కార్యాలయంలో విలేకరులు ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన ఏక్తా యాత్రలో కడపలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. 500 పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని గుర్తు చేశారు. ఈ ఏక్తా యాత్రకు బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటుగా అభిమానులు, జాతీయ వాదులు, కడప జిల్లా వాసులు పెద్ద ఎత్తున తల్లి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, పవన్ కుమార్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా మెలగండి

ముద్దనూరు,నవంబర్ 18, ప్రభాతవార్త:



వైద్య సిబ్బంది గ్రామాలలో పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి విష జ్వరాల ప్రబలకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా మెలగాలని జిల్లా జోనల్ మలేరియా అధికారి నిర్మల్ అలెగ్జాండర్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి వైద్యశాల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. స్థానిక వైద్యురాలు కరిష్మా ఆధ్వర్యంలో వ్యాక్సిన్ గది, డెలివరీ గదు లను పరిశీలించి ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మ య్య, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, వైద్య సిబ్బంది జగదీష్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలపై విచారణ చేపట్టాలి

ఎడ్యుకేషన్ నవంబర్ 18 ప్రభాతవార్త :

యోగి వేమన,వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలపై జిల్లాకు వస్తున్న సిఎం స్పందించాలని PDSU రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో 5 ఏళ్ళ కాలంలో ఆర్కి టెక్చర్ విశ్వవిద్యాలయాల్లో 100 కుపైగా జరిగిన ఉద్యోగ నియామకాల్లో అర్హత లేకుండా రిజిస్ట్రార్‌గా వుంటూ వసూలు చేశారానేది బహిరంగ రహస్యమన్నారు. ఒక్కో ఉద్యోగానికి ఐదు నుండి ఆరు లక్షలు వసూలు చేశారన్నారు. ఆర్కి టెక్చర్ విశ్వవిద్యాలయంలో బిల్డింగ్ బాడుగుల పేరుతోను కోట్లలో, ఇతర పనుల్లో కొల్లలు అక్రమాలు జరిగాయన్నారు అదే రిజిస్ట్రార్ వైవియులో తనకు నచ్చిన వారిని పెట్టుకొని వైవియులో కూడా దందా కొనసాగించాడన్నారు. యోగివేమనలో కూడా 240కు పైగా 5 సంవత్సరాల కాలంలో ఉద్యోగ నియామకాలు చేశారని ఇక్కడ కూడా పోస్టుకు ఇంత ధర నిర్ణయించి కోట్ల రూపాయలు కొల్లగొట్టారాన్నారు. రెండు విశ్వవిద్యాలయాల్లో ఎక్కడ కూడా రూల్ అఫ్ రిజర్వేషన్స్,అర్హతలు లేవని, అయినా డబ్బులు ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చారాన్నారు. సిఎం స్పందించి విచారణ చేసి అనర్హులను తీసివేయాలని, దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా, నగర నాయకులు మైనుద్దీన్ ,శివగంగాధర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పితో మహిళ ఆత్మహత్య

సిద్దవటం నవంబర్18 ప్రభాతవార్త



కడుపు నొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సిద్దవటం పోలీసులు కేసు నమోదు చేశారు మండలంలోని,టక్కోలి గ్రామంలో నివాసమున్న దుంపల వాసంతి(25) నాలుగు నెలల కిందట ఆడ శిశువును జన్మనిచ్చినప్పటి నుండి విపరీతమైన కడుపు నొప్పితో ఇబ్బంది పడుతూ ఉండేది సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందింది తన పాప ఏడుస్తుండగా కొంతమంది మహిళలు తలుపులు తెరచగా మృతి చెందినట్లు గుర్తించారు మంగళవారం మృతి రాలు అన్న వెంకటమాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సుబ్బరామచంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అండర్-17 షాట్‌పుట్ రాష్ట్రస్థాయి పోటీలకు

**నందలూరు, నవంబర్18 ప్రభాతవార్త**



మండలంలోని జ్ఞానదీప్తి ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాల విద్యార్థిని గుగ్గిళ్ళ స్వాతి అండర్-17 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు అర్హత సాధించింది. కడపలో నిర్వహించిన ఎంపికల్లో ఉమ్మడి కడప జిల్లాకు చెందిన అనేక మంది విద్యార్థినులు పోటీ పడగా, వారిలో స్వాతి ప్రతిభాచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయింది. స్వాతి రాష్ట్ర ప్రజలకు ఎంపికారం తమ పాఠశాలకు గర్వకారణం అని పాఠశాల కరస్పాండెంట్ అద్దంకి జానకినాథ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిడిగంటి లక్ష్మి, ఏవో వెంకటరమణ, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, లక్ష్మీ, కోచ్ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వరాలయంలో రుద్రాభిషేకం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 18 ప్రభాతవార్త**



అగస్త్యేశ్వర స్వామి దేవస్థానము ప్రొద్దుటూరు మన అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా ప్రాతః కాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు ఉదయం 07: 00 గంటలకు విశేషముగా గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉప దేవత రుద్ర హోమములు సాయంత్రం 05:00గంటలకు స్వామీ అమ్మవార్ల ఆర్జిత కల్యాణ కార్యక్రమములు జరిగినాయి. ఈ కార్యక్రమములో ఆలయ ఈ.ఓ. మరియు సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా కార్యక్రమములు ఘనంగా పూర్తి చేసినారు.



## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి



రైతులకు జింక్ జిప్సం పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

**పులివెందుల నవంబర్ 18, ప్రభాతవార్త :**

భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి జిల్లా రైతు శిక్షణ కేంద్రం పరిశోధన కేంద్రం వ్యవసాయ శాఖ ఏడి అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల మండలంలోని అచ్చవల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మరియు జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఏడి అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా మట్టి నమూనాలను పరీక్ష చేయించుకోవాలనీ దానికి అనుగుణంగా ఎరువులు వాడటం జరగాలన్నారు. విచక్షణా రహితంగా ఎరువులు వాడకం ద్వారా పెట్టుబడులు పెరిగి భూమి సారవంతం తగ్గుతుందన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్ కు 50 శాతం సబ్సిడీలో వివిధ రకాల క్రిమిసంహారక మందులు జింకు జిప్సం మరియు వేప నూనెను అందుబాటులో ఉంచామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాల క్రిమిసంహారక మందులు జింకు జిప్సం కావలసిన రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు,రైతు సేవ కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ వ్యాధి సర్వే చేపట్టాలి



లెప్రసీ వ్యాధి సర్వే కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్

**పీలేరు, నవంబర్ 18 ప్రభాతవార్త:**

లెప్రసీ వ్యాధి సర్వే కార్యక్రమం పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో శివ శంకర్, తలపుల పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక బీవీరెడ్డి నగర్, ముత్తరాసి వీధిలో లెప్రసీ వ్యాధికి సంబంధించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా తమ శరీరాలపై స్పర్శలేని మచ్చలు, నొప్పిలేని బుడిపెలు. కనురెప్పలు రాలిపోవుట, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు తదితర లక్షణాలు ఉంటే సమీప ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ధనంజయమ్మ, ఎంఎలా హెచ్పీ ఆయిషా, ఆశా కార్యకర్తలు సంధ్యా, ధనలక్ష్మీ పాల్గొన్నారు.

## అత్తార్ బావాజాన్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు



అత్తర్ బావజాన్కు పురస్కారం అందజేస్తున్న దృశ్యం

**పీలేరు నవంబర్ 18 ప్రభాతవార్త:**

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా 2025 నవంబర్ 11న ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి రచన పోటీలో మర్రిపాడు గ్రామానికి చెందిన అత్తార్ బావాజాన్ విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో ఆయన"మొబైల్ ఫోన్ – లాభాలు, నష్టాలు మరియు సమాజంపై ప్రభావం" అనే అంశంపై ఆలోచనాత్మక కథను రాశారు. ఈ కథ నేటి తరం యువత సులభంగా అర్థం చేసుకునే రీతిలో, ప్రభావవంతమైన శైలిలో రాసినందుకు ఆయనకు మంచి గుర్తింపు లభించింది. ఆయన సాహిత్య ప్రతిభను, సృజనాత్మకతను గుర్తించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ గ్గౌస్ పీర్ మరియు వారి బృందం రాష్ట్ర స్థాయి అవార్డు కోసం ఎంపిక చేశారు. ఈ పురస్కారాన్ని పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కిషన్ కుమార్ రెడ్డి అందజేశారు. ఆయన యువ రచయితలు అత్తార్ బావాజాన్ లాంటి వారు భవిష్యత్తులో ఉర్దూ భాషా అభివృద్ధికి, సాహిత్య ప్రగతికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

## 120 మంది విద్యార్థుల ఎంపిక



**బద్వేలు అర్బన్, నవంబర్ 18 , ప్రభాతవార్త**

బద్వేలు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గల ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల వద్ద మంగళవారం నియోజకవర్గస్థాయి దివ్యాంగుల మెడికల్ అసెస్మెంట్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపున కు అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ నిత్యానంద రాజు, బద్వేలు ఎంఈఓ ప్రమీల, జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ రమణమూర్తి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ అసెస్మెంట్ క్యాంపులో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పాఠశాలల నుంచి 3 నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన దివ్యాంగులు సుమారు 170 మంది దివ్యాంగులు పాల్గొన్నగా వారి వద్ద ఉన్న యు డి ఐ డి ఆధార్ కార్డు మరియు ఇతర సంబంధిత సర్టిఫికెట్ల పత్రాలను పరిశీలించి వారిలో అర్హులైన 120 మందిని ఎంపిక చేసి వారికి సరిపడు యంత్రాలు అందించేందుకు కొలతలు తీసుకున్నట్లు తెలిపారు. అంతేగాక సంబంధిత క్యాంపునకు వచ్చేందుకు గాను దివ్యాంగులకు రాను, పోను చార్జీలు, భోజన సదుపాయాల ఖర్చులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యాంగుల తల్లిదండ్రులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటసుబ్బారెడ్డి, ఐ ఈ ఆర్ పి నియోజకవర్గస్థాయి ఇన్చార్జి రామచంద్రా రెడ్డి, స్పెషల్ ఎడ్యుకేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక..

**కడప కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త:**



కడప వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ నందు మంగళవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గంగనపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయికి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు శివ శంకర్ రెడ్డి తెలిపారు. అండర్ 17 బాలికల హ్యామర్ త్రో ఈవెంట్ లో 9 తరగతి చదువుతున్న విద్యార్థులు పావని ప్రథమ స్థానం, మహబూబ్జాన్ ద్వితీయస్థానంలో నిలిచారు. బాలికల పోల్ వాల్ట్ ఈవెంట్ ను 7 తరగతి చెబుతున్న విద్యార్థులు సాహిదా ప్రథమ స్థానం, ముబీనా ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు చెప్పారు. ఈనెల 22, 23 తేదీలలో పల్నాడు జిల్లా వినుకొండ లయోలా హైస్కూల్ లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు పాల్గొంటారని వెల్లడించారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇక్బాల్, వ్యాయామ ఉపాధ్యాయులు శివ శంకర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి చంద్రావతి,శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు శ్రీవేద పాఠశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :**

జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్టుకు శ్రీ వేద పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల క్రితం మదనపల్లెలో జరిగిన అండర్-14 బాల బాలికల జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో శ్రీవేద పాఠశాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న విద్యార్థి వరుణ్ కుమార్, 9వ తరగతి చదువుతున్న నేహారెడ్డి, మోక్షిరెడ్డి, వీణప్రియ, జోషిత్ లు ఎంపికయ్యారన్నారు. జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ ఉపేంద్రరెడ్డి, పీడి మహేంద్రలు అభినందించారు.

## వైభవంగా హనుమంతునికి విశేష పూజలు



**బద్వేల్ అర్బన్ నవంబర్ 18 ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్డు సుమిత్ర నగర్ లో వెలిసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు వీరేశ చార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో వైభవంగా పంచామృత అభిషేకం, సింధూరం అర్చన, ఆకుపూజతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. కార్తీకమాసం సందర్భంగా తెల్లవారుజాము నుండే పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు, ప్రత్యేక అభిషేకం ఉబయదాతలుగా అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్ సతీమని హేమలత, నూకల వెంకటేశ్వర్లు సతీమణి తులసి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, మేనేజర్ మాడపూరు వెంకటరమణ మరియు పలువురి కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది, అనంతరం కార్తీక మాసంలో ఆంజనేయస్వామికి అభిషేకం సింధూరం అర్చన ఆకు పూజ చేపించడం వలన కలిగే శుభ ఫలితాలను భక్తులకు ఆలయ పూజారి తెలియచేశారు.

## మహిళల రక్షణపై అవగాహన

**దువ్వూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:**

పుల్లారెడ్డి పేటలోని శ్రీ కస్తూరిబా బాలికల విద్యాలయం నందు మంగళవారం బాలికలు, మహిళల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, హక్కులను గురించి దువ్వూరు ట్రైనింగ్ ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన డయల్ 100, చైల్డ్ హెల్ప్ 1098, శక్తి యాప్, సైబర్ నేరాలు తదితర వాటిని గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదవాలని పేర్కొన్నారు. అలాగే ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. బాలికలకు ఉచిత విద్య కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కస్తూరిబా పాఠశాలలను నెలకొల్పాయని ఇందులో వారికి అన్ని సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంఈఓ చక్రా నాయకుడు పేర్కొన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు గ్రంథాలయాలలో ఇతిహాసాలు రామాయణం మహాభారత గ్రంధాలకు ఎన్నో ఉంటాయని విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని అందించే పుస్తకాలు ఉంటాయని ఆయన అన్నారు అనంతరం విద్యార్థులకు క్రీడా వ్యాచారచన వక్తృత్వ పోటీలు విజేతలకు బహుమతులు పురాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఉపాధ్యాయుడు రమేష్ మండల బీసీ నాయకులు విజయభాస్కర్ హాస్పిటల్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ మెంబర్ రాజశేఖర్ వేమిరెడ్డి సుబ్బారెడ్డి సువర్ణముకి రోజమ్మ విద్యా కమిటీ మెంబర్ చంద్రకళ సిఆర్పి రామ్మోహన్ ఐఆర్టి రామ్మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువులన్నింటికి హంద్రీ-నీవా జలాలు : ఎమ్మెల్యే



హంద్రీనీవా కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటికి హంద్రీ-నీవా జలాలు నింపనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులు, టిడిపి నాయకులతో కలసి హెచ్ఎన్ఎస్ కాలువలో ప్రవహిస్తున్న హంద్రీ-నీవా జాలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి చెరువుకు సాగునీరు, తాగునీరు కోసం హంద్రీ-నీవా కాలువ ద్వారా వచ్చే క్రిష్ణాజలాలను నింపడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హంద్రీనీవా కాలువ ద్వారా క్రిష్ణాజలాలను తెప్పించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బెంగుళూరు బస్టాండులో పెద్ద మురుగునీటి కాలువ పనులను పరిశీలించారు. కాలువ పనులు పూర్తి కావడంతో ఆప్రాంత ప్రజలు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. బెంగుళూరు బస్టాండులో ఎన్నో ఏళ్ళుగా మురుగునీటితో ప్రజలు ఇబ్బందులు పడేవారని ఎట్టకేలకు పరిష్కారం కావడంత ఈ ప్రాంత వాహనదారులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారన్నారు. రామారావుకాలనీ నందు కమ్యూనిటిహాలులో మహిళలకు వన్ ఫ్యామిలి, వన్ ఇంటర్ప్రినర్ కార్యక్రమాన్ని ఎంఎస్ఎంఈ ద్వారా రిజిష్టర్ చేసుకొని శిక్షణ పొందిన తరువాత ఉపాధి కల్పనకు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకొంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, ఇరిగేషన్‌శాఖ ఈఈ సురేష్‌కుమార్, ఏఈ రాజేంద్రప్రసాద్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాలికల సంక్షేమాన్ని ప్రోత్సహించి సహకారాలు అందించాలి





**మైదుకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:**

బాలికల సంక్షేమాన్ని ప్రోత్సహించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని మైదుకూరు ప్రాజెక్ట్ సిడిపిఓ యస్. శ్రీదేవి పేర్కొన్నారు. శెట్టివారిపల్లి హై స్కూల్ ఆవరణం లో సిడిపిఓస్. శ్రీదేవి అధ్యక్షతన బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో 1960 నుండి పురుషుల మధ్య సమతుల్యత తగ్గిందన్నారు. ఈ కారణంగా ప్రధాని నరేంద్ర మోడీ 2015 జనవరి 22 వ తేదీన ఈ కార్యక్రమాన్ని హర్యానా రాష్ట్రంలోని పానిపట్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం లింగవివక్షత, బాలికల సంక్షేమాన్ని ప్రోత్సహించడం వీరి చదువులకు అండగా ఉండడం కోసం బాలికల సామర్థ్యాన్ని మెరుగు పరచడం కోసం అని ఆమె తెలియజేశారు. అనంతరం వార్డు కౌన్సిలర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమధుర,స్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్, మెప్మా టిఈ, మాట్లాడుతూ గ్రామాలలో బాల్య వివాహాలు అరికట్టి అమ్మాయిలను ఎదిగేలా చేద్దామని,(పిసిపిఎన్‌డిటి) యాక్ట్ గురించి భ్రూణ హత్యలు నివారించాలని, అమ్మాయిలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని, బాగా చదివించి మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శ్రీదేవి, శెట్టివారిపల్లి హై స్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ యు.రామ సుబ్బన్న, వార్డు కౌన్సిలర్ పి వెంకటేష్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమధుర, మెప్మా టిఈ కేజియా, ఐసిడిఎస్ సూపర్వైజర్ జె.ప్రశాంతి, వన్ స్టాప్ సెంటర్ మానస, మహిళా పోలీస్ మైథిలి,వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కడప గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



**కడప కార్పొరేషన్ నవంబర్ 18 ప్రభాతవార్త:**

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా కడపలోని జిల్లా కేంద్ర గ్రంథాలయములో విద్యార్థులకు పలు అంశాలపై వారం రోజుల పాటు పోటీలు నిర్వహించినట్లు జిల్లా గ్రంథలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ ఏ సి)ఎలిశెట్టి పవన్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా సోమవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు. క్విజ్ పోటీలు విద్యార్థులకు ఇంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ క్విజ్ పోటీలు పోటిలకు న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు ఎ.డి.దేవదత్తము, సి.మంజులవాణి, అర్.ప్రతాపుడు, పుష్పరాజు వ్యవహరించారు. అనంతరం చదరంగం పోటీలు నిర్వహించగా అందులో జూనియర్స్ 10 గ్రూప్ లు, సీనియర్ 8 గ్రూపులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్ , సీనియర్ అసిస్టెంట్ పి.రాజకుమార్, అధికారులు జి. రాజకుమార్, సురేష్, నవాబ్ జాన్, జేమ్స్, సుబ్బమ్మ, రామప్రతాప్, శేఖర్, వెంకటరమణ, గౌస్, ఇబ్రాం సాహెబ్ పాల్గొన్నారు.

## ఎస్ఐపి అబాకస్ ఇంటర్నేషనల్ ప్రాడిజీ రన్నరప్‌గా పీలేరు చిన్నారి

**పీలేరు నవంబర్ 18 ప్రభాతవార్త:**

చెన్నైలో ఆదివారం జరిగిన సిప్ అబాకస్ ఇంటర్నేషనల్ ప్రాడిజీ(జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీ)లో పీలేరు, తిరుపతి రోడ్డులోని సంస్థ విద్యార్థిని రబీహా అంజుమ్ జాతీయ స్థాయి పోటీలో రన్నరప్‌గా నిలిచింది. ఈ ఇంటర్నేషనల్ ప్రాడిజిలో దేశం నలుమూలలతో పాటు పలు దేశాల నుండి 5,870 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మన పీలేరు తిరుపతి రోడ్డు యందు గల ఎస్ఐపి అబాకస్ నుండి 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 21 మంది విద్యార్తులలో జాతీయ సెకండ్ రన్నరప్ గా రబిహా అంజుమ్, రాష్ట్ర స్థాయి రన్నరప్స్ గా హర్షిత్ రెడ్డి, అభినవ్ నంద, ఆఫియ, రోహిత్, మోక్షిత్ రెడ్డి, ముధిత్ సాయి, అబ్దుల్ బాసిత్, జైశ్యాం, మోక్షిత సుమియ, చేతన్ సాయి, క్రిష్ణార్జున, హిమేష్, మహిధర్, అయాన్ (15 మంది) నిలిచారు. తమ సంస్థకు చెందిన అంత మంది పిల్లలు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, రాష్ట్ర స్థాయి స్థానాలు సాధించడం గర్వకారణంగా ఉన్నదని పీలేరు ఎస్ఐపి అబాకస్ సంస్థ యజమాని దినేష్ పేర్కొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**బద్వేలు, నవంబర్ 18, ప్రభాత వార్త**

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం పలువురు అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి లు అందజేయడం జరిగింది. చెక్కులు పొందిన వారిలో గోపవరం మండలం కాలువ పల్లె పంచాయితీ ఉపవారిపల్లె, లక్కవారిపల్లె ,కాలువ పల్లె , ఎర్రి చిన్నాయ పల్లె కి సంబంధించి పదిమందికి మూడు లక్షల 50 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలువ పల్లె సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసులు, బొంతు రెడ్డి శేషారెడ్డి పాల్గొన్నారు



## విద్యార్థులకు ఆట పాటల పోటీలు....

**వేంపల్లె:నవంబర్:18:(ప్రభాత వార్త)**

జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయ శాఖ అధికారిని వనజకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట పాటల పోటీలు నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంపిపి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్ లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల పోటీల్లో కూడా రాణించాలని, విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు సులోచన, సుకన్య, రాజేశ్వరి, చంద్రకళావతి పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మెరిసిన ప్రొద్దుటూరు విద్యార్థులు

### జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 18 ప్రభాత వార్త**



నవంబర్ 14, 15, 16 తేదీల్లో కాకినాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో ప్రొద్దుటూరు విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు . రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న మోక్షిత, యోగి విష్వనాథ్ రెడ్డి, ఈశ్వరి, సత్యభామ, త్రివేణి తమ తమ విభాగాల్లో అద్భుత ప్రతిభ చూపి పదకాలను సాధించారు. తద్వారా జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. అదేవిధంగా,శర్విత రెడ్డి సుధీప్‌రాష్ట్రస్థాయిలో రెండో స్థానాన్ని సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా కోచ్ కమల్ మరియు రాజేష్ ఆటగాళ్లను అభినందించారు.అదేవిధంగా, బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎస్పీడీసీఎల్ డిస్కమ్ అధ్యక్షులు మురళీ మోహన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.